ప్రజాశక్తి

శుక్రవారం 21 జూన్ 2024 8 పేజీలు

ప్రకాశం బాపట్ల

జీవితాంతం కరువులో మగ్గాల్సిందేనా?

(మొదటిపేజీ తరువాయి)

చెరువును పరిశీలించారు. అక్కడి రైతులతో మాట్లాడారు. వ్యవసాయంలో వస్తున్న కష్టనష్టాలను తెలుసుకున్నారు. ఎండిన పంట పొలాలను, బీడుగా వదిలేసిన భూములను సందర్శించారు. వేములకోట గ్రామ చెరువు ఆయకట్టు కింద వరిసాగు 30 ఏళ్ల క్రితం ఉండేదన్నారు. ఆ తరువాత కాలంలో వరుస కరువులతో తాగునీటికీ ఇబ్బందులు పడుతున్న విషయాన్ని రైతులు కరువు బృందం దృష్టికి తీసుకెళ్లారు. చెరువు కట్టకు మరమ్మతులు చేయాలని, తూములు సైతం సరిగ్గా లేవన్నారు. ఏదైనా వర్షం కురిసినప్పుడు వచ్చిన కొద్దిపాటి నీటితో పశువులనైనా కాపాడుకుంటామని చెప్పుకొచ్చారు. అనంతరం మండలంలోని కోలభీమునిపాడు గ్రామంలో పర్యటించారు. గతంలో రైతులు సాగు చేసి పంట నష్టపోయిన పొలాలను పరిశీలించారు. ఆ గ్రామంలోని రైతు భరోసా కేంద్రం వద్ద వ్యవసాయ శాఖ, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, ఆర్‌డబ్ల్యూఎస్ శాఖలు సంయుక్తంగా ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను పరిశీలించారు. ఆ గ్రామంలో ఆయా శాఖల పరిధిలో చేసిన పనులను కేంద్రం బందంలోని అధికారులకు ఆయా శాఖల అధికారులు వివరించారు. అక్కడే భరోసా కేంద్రంలో ఆ గ్రామ రైతులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించి.. సమస్యలను తెలుసుకున్నారు. ముఖాముఖి కార్యక్రమంలో రైతులు సమస్యలు చెప్పుకున్నారు. పశుగ్రాసం అధిక ధరకు కొనుగోలు చేయలేకపోతున్నామన్నారు. వ్యవసాయం నష్టాలతో భారంగా మారిందన్నారు. పశువులకు నీరు అందుబాటులో లేక పాడి పరిశ్రమ క్షీణించిందన్నారు. ఈ ప్రాంతంలో ఫ్లోరిన్ నీటితో ఆరోగ్యం దెబ్బతింటుందన్నారు. పంటలకు సైతం తెగుళ్లు వస్తున్నాయన్నారు. ఈ ప్రాంతంలో వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణంలో ఉందన్నారు. నాలుగేళ్లలో పూర్తి కావాల్సిన ప్రాజెక్టును 30 ఏళ్లు కావస్తున్నా పూర్తి చేయలేదన్నారు. వెలిగొండ ప్రాజెక్టు పూర్తయితే తప్ప వ్యవసాయం మెరుగుపడదన్నారు. వెలిగొండ ప్రాజెక్టు ద్వారా ఈ ఏడాది నీరు వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. రైతులకు వ్యవసాయ రుణాలు మాఫీ చేయాలని, కొత్తగా వడ్డీలేని రుణాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఆ తరువాత పెద్దారవీడు మండలంలోని గొబ్బూరులో కరువు బృందం పర్యటించింది. అక్కడి చెరువును సభ్యులు పరిశీలించారు. చివరగా అక్కడి పరిస్థితులు భయంకరంగా ఉన్నాయని, ప్రభుత్వం సీరియస్‌గా తీసుకునేలా నివేదిక అందజేస్తామని కరువు బృందం పేర్కొంది.

రైతులకు ఆర్థిక తోడ్పాటు అందించండి..

- రాష్ట్ర మంత్రి డిబివి స్వామి

ఒంగోలు కలెక్టరేట్: జిల్లాలోని నెలకొన్న కరువు పరిస్థితుల దష్ట్యా ఆర్థిక సహాయం, నష్టపోయిన రైతులకు ఆర్థిక తోడ్పాటు అందించేందుకు తమ వంతు కషి చేయాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ, వికలాంగులు, వయో వృద్ధుల సంక్షేమం, సచివాలయాల శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయ స్వామి కేంద్ర కరువు బంద సభ్యులను కోరారు. గురువారం ఉదయం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలో కరువు పరిస్థితులను అంచనా వేయడానికి వచ్చిన కేంద్ర బంద సభ్యులు మన్ను జి ఉపాధ్యాయ్, ఎస్‌సి కశ్యప్, మదన్ మోహన్ మౌర్య, బి.అనురాధ, రాష్ట్ర మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, కలెక్టర్ ఏఎస్.దినేష్‌కుమార్, సంయుక్త కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణ, సంబంధిత శాఖల అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో వెనుకబడిన జిల్లాల్లో ప్రకాశం జిల్లా ఒకటని, జిల్లాలో వాతావరణ పరిస్థితులు దాదాపుగా రాయలసీమ జిల్లాలను పోలి ఉంటుందన్నారు. ఎక్కువ శాతం వర్షాధారం పై ఆధారపడి పంటలు సాగు చేస్తారని, ప్రస్తుత కరువు పరిస్థితుల్లో క్షేత్ర స్థాయిలో పంట నష్టం తీవ్రంగా ఉందన్నారు. నేటికి కూడా ప్రజల తాగునీటి అవసరాల కోసం ట్యాంకర్స్ ద్వారా మంచినీటిని సరఫరా చేస్తున్నట్లు మంత్రి, కేంద్ర బందం సభ్యులకు వివరించారు. జిల్లాలో నెలకొన్న కరవు పరిస్థితుల దష్ట్యా ఆర్థిక సహాయం అందించేందుకు, నష్టపోయిన రైతులకు ఆర్థిక తోడ్పాటు అందించేందుకు తమ వంతు కషి చేయాలని మంత్రి కేంద్ర కరువు బంద సభ్యులను కోరారు. కలెక్టర్ ఎఎస్.దినేష్ కుమార్ జిల్లాలో నెలకొన్న కరవు పరిస్థితులను శాఖల వారీగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కేంద్ర బంద సభ్యులకు వివరించారు. జిల్లాలో మొత్తం 38 మండలాల్లో 31 మండలాలను కరువు మండలాలుగా గుర్తించడం జరిగిందని, అందులో యర్రగొండపాలెం, దోర్నాల, కురిచేడు, ముండ్లమూరు, దర్శి, పొదిలి, మర్రిపాడు, పెద్దారవీడు, మార్కాపురం, కంభం, తర్లుపాడు, హెచ్.ఎం. పాడు, వెలిగండ్ల, పెదచెర్లోపల్లి, సిఎస్‌పురం, పామూరు, ఎస్‌ఎంపాడు, ఒంగోలు, కొత్తపట్నం, పుల్లలచెరువు 20 మండలాలను తీవ్రమైన కరువు మండలాలుగా గుర్తించామన్నారు. దొనకొండ, కొనకనమిట్ల, అర్ధవీడు, బేస్తవారిపేట, రాచర్ల, గిద్దలూరు, కొమరోలు, కనిగిరి, నాగులుప్పలపాడు, చీమకుర్తి, కొండపి 11 మండలాలను జాతీయ విపత్తుల సంస్థ మోస్తరు (మోడరేట్) కరువు మండలాలుగా ప్రకటించిందన్నారు. మొత్తం 31 మండలాల్లో సాధారణ వర్షపాతం కన్నా తక్కువగా వర్షపాతం నమోదు కావడంతో పాటు 50 శాతానికి పైగా పంట నష్టం వాటిల్లిందన్నారు. మొత్తం 31 మండలాల్లో 36,147 మంది రైతులకు చెందిన 29,713.64 హెక్టార్లలో వరి, శనగలు, వేరుశనగ, మినుములు, చిరు ధాన్యాలు వంటి పంటలు దెబ్బతిని రైతులు నష్టపోయారన్నారు. వీరిని ఆదుకునేందుకు ఎన్‌డిఆర్‌ఎఫ్ నిబంధనల ప్రకారం 25.54 కోట్లు, ఎస్‌డిఆర్‌ఎఫ్ నిబంధనల మేరకు 29.40 కోట్ల రూపాయలతో ఇన్‌పుట్ సబ్సిడీ అంచనాలను రూపొందించినట్లు కలెక్టర్, కేంద్ర బందానికి వివరించారు. గ్రామీణ మంచినీటి సరఫరా విభాగానికి సంబంధించి కరువు మండలాల్లో నీటి ఎద్దడిని అధిగమించేందుకు బోర్‌వెల్స్, సిపిడబ్ల్యూఎస్ స్కీమ్స్, వాటర్‌ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేసినట్లు తెలిపారు. తీవ్ర నీటి ఎద్దడి నెలకొన్న గ్రామాలకు నీటి సమస్య పరిష్కరించేందుకు ట్యాంకర్ల ద్వారా అవసరమైన నీటిని సరఫరా చేసినట్లు చెప్పారు. జిల్లాలోని 31 కరవు మండలాల్లో వ్యవసాయం, రూరల్ వాటర్ సప్లయ్, పశు సంవర్ధకశాఖలకు సంబంధించి రైతులను ఆదుకునేందుకు రూ.6201.08 లక్షల మేర నిధులు అవసరమని కలెక్టర్, కేంద్ర బంద సభ్యులకు వివరించారు. ప్రస్తుత కరువు పరిస్థితులను దష్టిలో వుంచుకొని జిల్లాకు నిధులు మంజూరు చేయించేందుకు ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలని కేంద్ర బంద సభ్యులను కలెక్టర్ కోరారు.సమావేశంలో మార్కాపురం సబ్ కలెక్టర్ రాహుల్ మీనా, ఒంగోలు, కనిగిరి ఆర్‌డిఒలు జివి సుబ్బారెడ్డి, జాన్ ఎర్విన్, జిల్లా వ్యవసాయ శాఖాధికారి డాక్టర్ ఎస్.శ్రీనివాసరావు, సిపిఒ డి.వెంకటేశ్వర్లు జడ్పీ సిఇఒ మాధురి, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ బేబి రాణి, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్‌ఈ మర్దన్ ఆలీ, డ్వామా పీడీ అర్జున్ రావు, జిల్లా ఉద్యాన శాఖాధికారి వై.గోపిచంద్, ఎల్‌డిఎం రమేష్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ సురేష్ కుమార్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఫొటో ఎగ్జిబిషన్ సందర్శించిన కేంద్ర బృందం

తొలుత వ్యవసాయం, ఇరిగేషన్, ఆర్‌డబ్ల్యూఎస్, పశు సంవర్ధకశాఖ, జిల్లా నీటి యాజమాన్యం సంస్థ వంటి శాఖలు జిల్లాలో కరవు పరిస్థితులను వివరిస్తూ ఏర్పాటుచేసిన ఫొటో ఎగ్జిబిషన్‌ను మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి, కేంద్ర బంద సభ్యులు పరిశీలించారు. కరువు పరిస్థితుల కారణంగా జరిగిన నష్టాలను ఆయా శాఖల అధికారులు ఫొటోలతో కేంద్ర బంద సభ్యులకు వివరించారు.

జగనోపదేశం.!

(మొదటిపేజీ తరువాయి)

ఉపన్యాసమే నడిచింది. ఓటమికి కారణాలను విశ్లేషించిన దాఖలాల్లేవు. ఓటమి నుంచి నేర్చుకోవాల్సిన గుణపాఠాలపై చర్చ లేదు. ఆత్మవిమర్శ లేదు. ఎన్నికల్లో పార్టీ ఓడిపోవడానికి కారణాలపై ఆత్మపరిశీలన కనిపించలేదు. అంతా ఏకపక్షంగా ఉపన్యాసం నడిచింది. ఆయన ఉపన్యాసం అంతా ఇదే ధోరణితో నడిచింది. ఎంతో చేస్తే ఓడిపోయామనే బాధ ఎక్కువగా కనిపించింది. నిర్వేదంతో కనిపించారు. అవ్వాతాతలు, వికలాంగులు, వితంతువులు, అక్కచెల్లెల ప్రేమలు, ఆప్యాయతలు ఏమయ్యాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఎవరికి ఎంత ఇచ్చామనే గణాంకాలు వెల్లడించారు. ఓట్లేయలేదనే బాధ తప్ప ఎందుకు వేయలేదన్నది తెల్చుకోలేకపోయారు. ఇప్పటికే వైసిపి ఓటమికి కారణాలపై అనేక విశ్లేషణలు వచ్చాయి. వాటిని సమీక్షలో ప్రస్తావనే లేదు. ఓడిపోయామనే బాధతో మాట్లాడారు. అప్పుడే కొత్త ప్రభుత్వంపై ఉక్రోషంతో ఆరోపణలు తప్ప ప్రతిపక్షంగా వ్యవహరించేలా కనిపించలేదు. ఇప్పటివరకూ సినిమాలో ఇంటర్‌వెల్ మాత్రమే జరిగిందని పేర్కొన్నారు. చంద్రబాబు మోసాలతోనే పరాజయమయ్యామని చెప్పుకున్నారు. మళ్లీ ఐదేళ్లకు భారీ మెజార్టీతో గెలుస్తామని జోస్యం చెప్పారు. తలెత్తుకొని తిరిగేలా పాలన సాగించామన్నారు. రాష్ట్ర చరిత్రలో ఎన్నడూలేని విధంగా మేనిఫెస్టో అమలు చేశామని చెప్పారు. అంతేకాకుండా చంద్రబాబు ఇచ్చిన హామీలు అమలు చేయడం సాధ్యం కాదని.. బటన్ నొక్కుడు ఆగిపోయిందని చెప్పారు. శిశుపాలుడి తప్పిదాలు అనేకం జరిగాయని చంద్రబాబు ప్రభుత్వంపై ఆరోపణలు చేశారు. హాజరైన నేతలు అందరూ విన్నారే తప్ప ఓటమికి కారణాలపై ఎవరూ నోరువిప్పలేదు. సమావేశానికి జిల్లా నుంచి గెలిచిన ఇద్దరు ఎమ్మెల్యేలు బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, తాటిపర్తి చంద్రశేఖర్‌తో పాటు పోటీ చేసి ఓడిపోయిన అభ్యర్థులు పాల్గొన్నారు. జిల్లా నుంచి సీనియర్ నేత మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి గైర్హాజరయ్యారు.

కెజియారాణి, చిన్నబాబు, రేణుక

శ్రీసాధన విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-మార్కాపురం

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం విడుదల చేసిన బి.కాం డిగ్రీ 5వ సెమిస్టర్ పరీక్షా ఫలితాలలో స్థానిక శ్రీసాధన డిగ్రీ కళాశాల విద్యార్థులు 98 శాతం ఉత్తీర్ణతతో ప్రతిభను చాటారు. ఈ విషయాన్ని ఆ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కప్పగంతుల మధుసూదన్ గురువారం తెలిపారు. బి.కాం కంప్యూటర్ అప్లికేషన్స్ విభాగంలో కొప్పుల కెజియారాణి 700 మార్కులకు 601, చప్పిడి చిన్నబాబు 700లకు 599 మార్కులతో 86 శాతం సాధించగా బి.కాం జనరల్ విభాగంలో బెల్లంకొండ రేణుకాదేవి 600లకు 500 మార్కులతో 83 శాతం సాధించారని ప్రిన్సిపల్ డాక్టర్ మధుసూదన్ వివరించారు. అధ్యయనాంశాలలో నూరు శాతం మార్కులు సాధించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డి.రాజగోపాల్‌రెడ్డి, డైరెక్టర్లు విఆర్‌కె ప్రసాద్, ఎంవి క్రిష్ణారెడ్డి, డాక్టర్ వెన్నా క్రిష్ణారెడ్డి, జి.ఎల్.రమేష్‌బాబులతో పాటు వైస్ ప్రిన్సిపల్ పి.శ్రీధర్‌కుమార్, ప్లేస్‌మెంట్ సెల్, సాక్ అకడమిక్ కో ఆర్డినేటర్లు కె.పవన్‌కుమార్, డాక్టర్ ఎం.శేషుకుమార్, డాక్టర్ పి.రామకృష్ణప్రసాద్ తదితరులు అభినందించారు.

టిడిపి నాయకుల పాదయాత్ర

ప్రజాశక్తి-తర్లుపాడు

టిడిపి ప్రభుత్వం ఘన విజయం సాధించి అధికారంలోకి రావడంతో మండలంలోని మీర్జాపేట గ్రామ టిడిపి నాయకులు మొక్కులు తీర్చుకునేందుకు శ్రీశైలం పాదయాత్ర చేపట్టారు. మిర్జాపేట గ్రామ నాయకులు రోశప్ప నాయుడు, గొలమారి కాశిరెడ్డి, గుర్రపుశాల నరసింహారావు, పసల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో 50 మంది యువకులు బయలుదేరారు. గ్రామం నుంచి 107 కిలోమీటర్లు పాదయాత్ర ద్వారా శ్రీశైలం చేరుకుంటారు.

చెక్ డ్యామ్‌లు నిర్మించాలి

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురం ప్రాంతంలో తీవ్రమైన కరువుతో రైతులు, రైతు కూలీలు, ఇతర జీవాలపై ఆధారపడిన కుటుంబాలు చితికి పోతున్నాయని ఎపి రైతు సంఘం, ఎపి వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు కేంద్ర కరువు బృందం ఎదుట వివరించారు. గురువారం మార్కాపురం మండలంలోని వేములకోట పర్యటనలో ఉండగా కరువు బృంద సభ్యులతో ప్రజా సంఘాల నాయకుల కలిసి పలు సమస్యలు చెప్పారు. ఈ ప్రాంతంలో భూగర్భ జలమట్టం అడుగంటిందని, జలమట్టం పెంచేందుకు చెక్‌డ్యామ్‌లు నిర్మించాలన్నారు. డివిజన్‌లోని అన్ని చెరువులకు మరమ్మతులు చేపట్టాలన్నారు. వర్షా కాలంలో వచ్చే నీరు కూడా చెరువులకు మరమ్మతులు జరగని కారణంగా చుక్క నీరు అందుబాటులో లేకుండా వృధాగా పోతోందన్నారు. కరువుతో నష్టపోయిన రైతుల రుణాలను రద్దు చేయాలన్నారు. కరువు ప్రాంతంగా ప్రకటించి ఆదుకోవాలన్నారు. ఉపాధి కార్మికులకు ఉపాధి కల్పించాలని, 200 రోజుల పని దినాలతో పాటు రోజువారీ వేతనం రూ. 600 ఇవ్వాలని కోరారు. వెలిగొండ ప్రాజెక్టును వెంటనే పూర్తి చేయాలని, కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు. వారికి బ్యాంకు రుణాలు మంజూరు చేయాలన్నారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు యేర్వ పాపిరెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గుమ్మా బాల నాగయ్య, రేపని తిరుపతయ్య, నాయకులు ఓర్సు అడివయ్యా, బొమ్మనబోయిన ఏడుకొండలు, కెవిపిఎస్ నాయకులు జనమాల నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

సర్టిఫికెట్లు పోయినవి

ప్రకాశం జిల్లా పెద్దదోర్నాల మండలంలోని బొమ్మలాపురం గ్రామానికి చెందిన గాలి ప్రతాప్‌రెడ్డి తండ్రి రామిరెడ్డి అను నేను 2024 జూన్ నెల 18వ తేదిన బొమ్మలాపురం నుంచి పెద్దదోర్నాలకు బస్సులో వస్తుండగా బ్యాగ్ జారి క్రింద పడిపోయింది. అందులో పదో తరగతికి చెందిన వికె589133 సీరియల్ నెంబర్ గల ఒరిజనల్ మార్కులిస్టు 61591068 సీరియల్ నెంబర్ గల ఇంటర్మీడియట్ ఒరిజినల్ మార్కుల లిస్టు ఉన్నాయి. ఎంత వెతికినా కనిపించలేదు. దొరికిన వారు ఈ క్రింది అడ్రస్‌కు తెలుపగలరు.

ఇట్లు

గాలి ప్రతాప్‌రెడ్డి
తండ్రి రామిరెడ్డి
బొమ్మలాపురం పోస్టు
పెద్దదోర్నాల మండలం
ప్రకాశం జిల్లా
సెల్ నెంబర్ : **9951500575**

ఒంగోలు నగరపాలక సంస్థ, ఒంగోలు

'ఇ' ప్రొక్యూర్ మెంట్ టెండర్ నోటీస్ నెం.

6/2024-25 నుండి 13/2024-25 వరకు, తేది 20-06-2024.

			టెండర్ నోటీస్ నెం. 6/2024-25 నుండి 8/2024-25 వరకు	టెండర్ నోటీస్ నెం. 9/2024-25 నుండి 13/2024-25 వరకు.
1.	మొత్తం పనుల సంఖ్య	:	3	5
2.	మొత్తం పనుల అంచనా విలువ	:	రూ 24.15లక్షలు	రూ.131.45226 లక్షలు
3.	'ఇ' ప్రొక్యూర్ మెంట్ మార్కెట్ ప్లేసులో టెండర్ షెడ్యూల్ లభ్యమగు ప్రారంభ తేది.		21-06-2024 సాయంత్రం 4 గం. నుండి.	21-06-2024 సాయంత్రం 4 గం. నుండి.
4.	'ఇ' ప్రొక్యూర్ మెంట్ మార్కెట్ ప్లేసులో టెండర్ షెడ్యూల్ లభ్యమగు చివరి తేది.	:	28-06-2024 సాయంత్రం 4 గం. ల వరకు.	05-07-2024 సాయంత్రం 4 గం. ల వరకు.
5.	'ఇ' ప్రొక్యూర్ మెంట్ మార్కెట్ ప్లేసులో ఆన్ లైన్ ద్వారా బిడ్స్ సమర్పించుటకు ఆఖరు తేదీ మరియు సమయము.	:	28-06-2024 సాయంత్రం 4-15 గం.ల వరకు.	05-07-2024 సాయంత్రం 4-15 గం.ల వరకు.
6.	ప్రైస్ బిడ్ తెరుచుటకు నిర్ణయించిన తేది మరియు సమయము.	:	28-06-2024 సాయంత్రం 4-30 గం.లకు.	05-07-2024 సాయంత్రం 4-30 గం.లకు

ఇతర వివరములకు సంప్రదించవలసిన చిరునామా.

www.apeprocurement.gov.in

వివరములకు : 98499 06599

సం// కమీషనర్
ఒంగోలు నగరపాలక సంస్థ

ప్రజాశక్తి

శుక్రవారం 21 జూన్ 2024 8 పేజీలు

ప్రకాశం బాపట్ల

జీవితాంతం

కరువులో మగ్గాల్సిందేనా..?

- కరువు నివారణకు శాశ్వత పరిష్కారం చూపాలి..
- తక్షణమే కరువు సాయం రైతులందరికీ అందేలా చూడాలి..
- కరువు బృందం ఎదుట గోడు వినిపించిన రైతులు

ఒంగోలులో మంత్రి స్వామితో కలిసి ఫొటో ఎగ్జిబిషన్‌ను తిలకిస్తున్న కేంద్ర బృందం

ప్రజాశక్తి-మార్కాపురం

'జీవితాంతం కరువులో మగ్గిపోతున్నామని, శాశ్వత కరువు నివారణకు చర్యలు తీసుకోవాలి' అని కేంద్ర కరువు బృందం ఎదుట రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఏటా కరువుతో నష్టపోతున్న రైతాంగ పరిస్థితిని అధ్యయనం చేసేందుకు కేంద్ర కరువు బృందం మార్కాపురం డివిజన్‌లోని మార్కాపురం, పెద్దారవీడు మండలాల్లో గురువారం పర్యటించింది. కరువు బృందంలో మన్నుజి ఉపాధ్యాయ్, ఎస్‌సి కశ్యప్, మదన్‌మోహన్ మౌర్య, అనురాధా భట్నా తదితరులు ఉన్నారు. ముందుగా మార్కాపురం మండలంలోని వేములకోట గ్రామాన్ని సందర్శించారు. గ్రామంలోని 30 ఏళ్లుగా ఎండిపోయిన ▶ 2లో

జగనోపదేశం..!

- వైసిపి నేతలకు భవిష్యత్‌పై దిశానిర్దేశం
- ఓటమిపై ఆత్మపరిశీలన శూన్యం
- గైర్హాజరైన సీనియర్ నేత బాలినేని

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

ఎన్నికల్లో ఓటమి తర్వాత వైసిపి అధినేత వైఎస్. జగన్ ఆ పార్టీ నేతలతో తొలి సారిగా సమావేశమయ్యారు. ఎన్నికల్లో ఓడిన అభ్యర్థులు, గెలిచిన ఎమ్మెల్యేలనుద్దేశించి మాట్లాడారు. ఎన్నికల్లో ఓటమికి కారణాలపై ఆయన పోటీ చేసిన అభ్యర్థుల నుంచి ఏమీ తెలుసుకోలేదు. కేవలం ఆయన ఉపదేశ ▶ 2లో

రాష్ట్రస్థాయి ఎడ్ల పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి - శింగరాయకొండ

శింగరాయకొండ మండలం పాత శింగరాయకొండ గ్రామలో వేంచేసియున్న శ్రీ వరహా లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా రాష్ట్రస్థాయి ఎడ్ల పోటీలు గురువారం రాత్రి ప్రారంభించారు. ఈ పోటీలను టిడిపి రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి దామచర్ల సత్య, టిడిపి ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షుడు డాక్టర్ నూకసాని బాలాజీ ప్రారంభించారు. తొలుత జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం రిజన్ కట్ చేసి పోటీలను ప్రారంభించారు.ఈ సందర్భంగా దామచర్ల సత్య మాట్లాడుతూ టిడిపి హయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేతత్వంలో ప్రతి రైతు ఆనందంగా ఉంటారన్నారు. బండలాగుడు పోటీలకు మెత్తం ఏడు జతల ఎడ్లు వచ్చాయి. ఘంటసాల మండలం చెందిన ఎంకేబుల్స్, వేటపాలెంకు చెందిన ఆర్కేబుల్స్, టంగుటూరి చెందిన మక్కెన కోటేశ్వరరావు రెండు ఎడ్ల జతలు, నంద్యాల జిల్లాకు చెందిన కందుల రాంగోపాల్ రెడ్డి ఎడ్ల జత, తాడేపల్లికి చెందిన పిఆర్ మయూరి బుల్స్ ఎడ్ల జత వచ్చాయి. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు వేల్పుల సింగయ్య, చీమకుర్తి కష్ణ , టిడిపి ఒంగోలు పార్లమెంట్ లీగల్ సెల్ అధ్యక్షులు సన్నెబోయిన శ్రీనివాస్ నాయుడు, మించాల బ్రహ్మయ్య, నక్కా బ్రహ్మేశ్వరరావు, మండలపు గాంధీ చౌదరి, చిగురుపాటి శేషగిరి, సన్నెబోయిన మాలకొండయ్య, వేల్పుల వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

ఎడ్ల పోటీలను ప్రారంభిస్తున్న దామచర్ల

బండలాగుతున్న ఎడ్ల జత

రాజేశ్వరి సేవలు మరువలేనివి

దర్శి వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్త సంధ్యారాణి

ప్రజాశక్తి-దర్శి

ఉదోగ్య విరమణ సహజమని ఆచార్య ఎన్‌జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం దర్శి వ్యవసాయ పరిశోధన స్థానం ప్రిన్సిపల్ సైంటిస్ట్ మరియు హెడ్ పి.సంధ్యారాణి తెలిపారు. స్థానిక వ్యవసాయ పరిశోధన కేంద్రంలో ఎఇఒగా పనిచేస్తున్న గువ్వల రాజేశ్వరి ఉద్యోగ విరమణ సందర్భంగా గురువారం సన్మాన సభ నిర్వహించారు. ఈ శాస్త్రవేత్త సంధ్యారాణి మాట్లాడుతూ రాజేశ్వరి క్రమశిక్షణ, పట్టుదల కలిగిన ఉద్యోగి అని కొనియారు. అప్పగించిన బాధ్యతలు తూచ తప్పకుండా నిర్వహించే వారని పేర్కొన్నారు. శాస్త్రవేత్త సిహెచ్.వరప్రసాద్ మాట్లాడుతూ రాజేశ్వరి ఎప్పుడు కార్మికుల మధ్యలోనే ఉండేవారని తెలిపారు. ఉద్యోగులు, కార్మికులతో కలిసిమెలిసి ఉండేవారని తెలిపారు. కీటక శాస్త్రవేత్త ఎల్.రాజేష్ చౌదరి మాట్లాడుతూ రాజేశ్వరి క్రమశిక్షణ, కృషి, పట్టుదల కలిగిన వ్యక్తి అని కొనియాడారు. తన సిబ్బంది పట్ల అంకిత భావం కలిగి ఉండేవారని తెలిపారు. అనంతరం రాజేశ్వరిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టైం స్కేల్ ఎంప్లాయిూస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జూపల్లి కోటేశ్వరరావు, వ్యవసాయ పరిశోధన కేంద్రం సిబ్బంది, టైం స్కేల్ ఉద్యోగులు, పాలిటెక్నిక్ కళాశాల సిబ్బంది,కషి విజ్ఞాన కేంద్రం సిబ్బంది, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు,

రాజేశ్వరిని సన్మానిస్తున్న శాస్త్రవేత్తలు, సిబ్బంది

బస్‌షెల్టర్‌నూ వదలరా..?

- అడ్డుగా దుకాణాల ఏర్పాటు
- పట్టించుకోని అధికారులు
- ప్రయాణికుల అవస్థలు

బస్‌షెల్టర్‌కు అడ్డుగా పెట్టిన దుకాణాలు, ఆటో

ప్రజాశక్తి- తర్లుపాడు

తర్లుపాడులోని ఆర్‌టిసి బస్‌షెల్టర్ వద్ద ప్రయాణికులు కూర్చునేందుకు కూడా కనీస వసతులు లేవు. బస్‌షెల్టర్‌కు అడ్డుగా చిరు వ్యాపారులు దుకాణాలు ఏర్పాటు చేశారు. ఆటో డ్రైవర్లు ఆటో స్టాండ్‌గా ఉపయోగిస్తున్నారు. దీంతో ప్రయాణికులు ఎండకు ఎండుతూ, వానకు తడుస్తూ బస్సుల రోడ్లపైనే పడిగాపులు కాయాల్సిన దుస్థితి నెలకొంది. బస్సు సెంటర్‌కు వెళ్లి ప్రయాణికులు బస్సులు కోసం వేచి ఉండే వీలు లేకుండా ఆటోలు అడ్డుగా పెట్టారు. బస్‌షెల్టర్ ముందు ప్రాంతాన్ని చిరు వ్యాపారులు ఆక్రమించి దుకాణాలు ఏర్పాటు చేసుకున్నారు. ఇరువైపులా 30 అడుగుల మేర ఆక్రమించేశారు. వైఎస్ఆర్ విగ్రహం వద్ద ఓ వ్యక్తి షాపును ఏర్పాటు చేసుకొని ఎత్తుగా కంకర పోశాడు. దీంతో ప్రధాన వీధులలోని వర్షపు నీరు, ట్యాంక్ వద్ద నుంచి వచ్చే మురుగునీరు బస్ షెల్టర్ ముందే నిలుస్తోంది. ప్రాంతమంతా మురుగుమయంగా మారి దుర్గంధం వెదజల్లుతోంది. బస్ షెల్టర్ కనపడకపోవడంతో బస్‌స్టాప్ వద్ద డ్రైవర్లు బస్సులు ఆపడం లేదు. దీంతో ప్రయాణికులు రోడ్లపై పరుగులు తీస్తున్నారు. బస్సు సెంటర్ ముందు పెట్టిన ఆటోలను, చిరు దుకాణాలను గతంలో జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, అప్పటి ఎస్‌పి మల్లికా గర్గ్ ఆదేశాల మేరకు అప్పటి ఎస్ఐ ముక్కంటి, ఆర్‌టిసి అధికారులు మరియు విస్తరణ అధికారులు బస్‌షెల్టర్ ఎదుట ఏర్పాటు చేసిన ఆటో స్టాండ్ చిరు దుకాణాలను తొలగించారు. అనంతరం ఆయన బదిలీపై వెళ్లడంతో వెళ్లారు. ఎస్ఐ బదిలీపై వెళ్లారో లేదో బస్‌షెల్టర్ ముందు మళ్లీ ఆటోలు, చిరు దుకాణాలు వెలిశాయి. దీంతో ప్రయాణికులకు అవస్థలు తప్పడం లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి బస్‌షెల్టర్ ఎదురుగా ఏర్పాటు చేసిన దుకాణాలను తొలగించి తమకు ఇక్కట్లు లేకుండా చూడాలని ప్రయాణికులు కోరుతున్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించాలి

ప్రజాశక్తి-దర్శి

మూడేళ్లు నిండిన పిల్లలను అంగన్‌వాడీ కేంద్రంలో చేర్పించాలని అంగన్‌వాడీ కార్యకర్త జి.తిరుపతమ్మ తెలిపారు. బొట్లపాలెం సెక్టర్‌లోని బొట్లపాలెం-2 కేంద్రంలో అంగన్‌వాడీ పిలుస్తోందిరా అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఎంపీ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సాంబయ్య, ఉపాధ్యాయులు సునీత, ప్రసన్నకుమారితో కలిసి ర్యాలీ నిర్వహించారు. మూడేళ్లు నిండిన పిల్లందరినీ అంగన్‌వాడీ కేంద్రంలో చేర్పించి పిల్లల భవిష్యత్తు కోసం తల్లులు పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ ఆయా ముత్యాలమ్మ,చిన్నారుల తల్లులు పాల్గొన్నారు.

నిలిచిన పొగాకు వేలం

ప్రజాశక్తి- టంగుటూరు

టంగుటూరులో గురువారం పొగాకు వేలం నిలిచిపోయింది. పొగాకు బోర్డులో పనిచేస్తున్న కూలీలకు రెండు నెలల నుంచి వేతనాలు ఇవ్వలేదు. దీంతో కూలీలు పనులు నిలిపి వేశారు. దీంతో పొగాకు వేలం నిలిచిపోయింది. పొందూరు గ్రామానికి చెందిన రైతులు గురువారం పొగాకు వేలం కేంద్రానికి బేళ్లు తీసుకొచ్చారు. ఈ విషయం గురించి పొగాకు బోర్డు వేలం నిర్వహణాధికారి అట్లూరి శ్రీనివాసరావును వివరణ కోరగా కూలీలలో విభేదాలు ఉన్నట్లు తెలిపారు. కూలీలకు ఎప్పటికప్పుడే నగదు చెల్లిస్తున్నట్లు తెలిపారు. శనివారం నుంచి పొగాకు వేలం నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.

సభ్యత్వ నమోదు

ప్రజాశక్తి-సిఎస్.పురం

విద్యా రంగానికి ఆటంకంగా మారిన 117 జీవోను రద్దు చేయాలని ఎపిటిఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్ నాయబ్‌రసూల్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మండల పరిధిలోని డిజి.పేట, దర్శిగుంట్ల, అయ్యవారిపల్లి, సిఎస్.పురం, శీలంవారిపల్లి, నల్లమడుగుల, అంబవరం, ఆనికాలపల్లి, గుంతచెన్నంపల్లి, కొవిలంపాడు పాఠశాలల్లో ఎపిటిఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయబ్ రసూల్ మాట్లాడుతూ జీవో 117ను రద్దు చేసి ప్రాథమిక పాఠశాలలను కాపాడాలన్నారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ఎపిటిఎఫ్ కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ విద్యా రంగాన్ని పరిరక్షించాలని కోరారు. ఎపిటిఎఫ్ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయులు ఎపిటిఎఫ్‌లో చేరాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎపిటిఎఫ్ నాయకులు తోట శ్రీనివాసులు, జెఎస్. ఆనందబాబు, జి. రామకష్ణ, డి. సుబ్బరాయుడు, కె.చెన్నయ్య, బి. శ్రీనివాసులు, ఎంవి. హేమంత్, ఎం. మధుబాబు, బి.రవీంద్ర, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయులందరూ ధన్యులే..

ప్రజాశక్తి - పంగులూరు

ఏ వృత్తిలో ఉన్న ప్రతి వ్యక్తి ఆ వృత్తిలో కొంతకాలానికి విరామం ప్రకటించాల్సిందేనని, ప్రభుత్వ ఉద్యోగులు కూడా కొంతకాలానికి ఉద్యోగ విరమణ పొందాల్సిన దేనని చందలూరు జెడ్‌పి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చందలూరి గిరిజ అన్నారు. తమ పాఠశాల్లో పని చేస్తూ మే 31న ఉద్యోగ విరమణ పొందిన సిరిగిరి చిన్న సాంబశివరావు, మిడిదొడ్డి చంద్రశేఖరరావు సన్మాన సభ పాఠశాల ఆవరణలో గురువారం నిర్వహించారు. సభకు ప్రధానోపాధ్యాయురాలు కొప్పోలు రమాదేవి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా చందలూరు గిరిజ మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తిలో ఉండి ఉద్యోగ విరమణ చేయడం అంటే చాలా గొప్ప విషయమని అన్నారు. గురువులను భగవంతునితో సమానంగా పోల్చి చూసే ఈ రోజుల్లో ఉపాధ్యాయ వృత్తిని చేపట్టిన ప్రతి ఒక్కరూ ఎంతో ధన్యులని అన్నారు. సిపిఎం సీనియర్ నాయకులు నాగబోయిన రంగారావు మాట్లాడుతూ తాను పంగులూరు జెడ్‌పి ఉన్నత పాఠశాల్లో మొట్ట మొదటి ఎస్‌పిఎల్‌గా ఎంపికైనట్లు తెలిపారు. అంతే కాకుండా మండలానికి మొట్ట మొదటి అధ్యక్షుడిగా కూడా పనిచేశానని చెప్పారు. విద్యార్థులు బాగా చదువుకోవాలని అన్నారు. చదువును మించిన సంపద మరొకటి లేదని అన్నారు. కాలానుగుణంగా విద్యార్థులు ఇప్పుడు ఇంగ్లీషు చదువుకోవాల్సిన ఆవశ్యకత ఏర్పడిందని అన్నారు. ప్రభుత్వ జీవోలను ఇంగ్లీషులోనే ఉంటున్నాయని అన్నారు. అందువలన ఇంగ్లీషు చదువు కోవటం తప్పని సరి అన్నారు. చదువు పట్ల ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు అవగాహన కలిగించి విద్యార్థులు బాగా చదువుకునే విధంగా చేయాలని కోరారు. ఈసందర్భంగా ప్రజా కళాకారులు నందవరపు జాన్ సాహెబ్, ఉబ్బా కోటేశ్వరరావు విద్యా గీతాలను ఆలపించారు. అనంతరం సిరిగిరి చిన్న సాంబశివరావు, మిడిదొడ్డి చంద్ర శేఖరరావు దంపతులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో బూదవాడ పాఠశాల హెచ్‌ఎం బంగారు కొండ, అలవలపాడు హెచ్‌ఎం స్వయంపు గోవింద రాజులు, నాగులుప్పలపాడు పాఠశాల హెచ్‌ఎం రమణయ్య, శ్రీగిరి శ్రీనివాసరావు, జడ్పిటిసి రాయిని ప్రమీల వెంకట సుబ్బారావు, చిలుకూరి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

సాంబశివరావు దంపతులను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న తంగిరాల వెంకటేశ్వర్లు

ఉపాధి పనులు కల్పించాలి

ప్రజాశక్తి - అద్దంకి

మండలంలో అనేక గ్రామాల్లో వ్యవసాయ కార్మికులకు ఉపాధి హామీ పథకం ద్వారా పనులు కల్పించడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు వెంకటేశ్వర్లు ఆరోపించారు. మండలంలోని చెరువుకొమ్ముపాలెంలో ఉపాధి పనులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికార మార్పిడి పేరుతో వ్యవసాయ కార్మికులకు పని లేకుండా చేస్తున్నారని అన్నారు. ఏడాదికి వంద రోజులు పని కల్పించాల్సి ఉండగా అనేక కారణాలతో 60 నుండి 70 రోజులు మాత్రమే పనులు కల్పిస్తున్నారని అన్నారు. రోజు వేతనం రూ.300 ఇవ్వాల్సి ఉండగా అరకొర వేతనాలు ఇస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అన్ని గ్రామాల్లో ఉపాధి హామీ పథకం పనులు జరిగే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పథకం పనుల పర్యటనలో భాగంగా మండలంలోని చెరువుకొమ్ముపాలెం గ్రామ పని ప్రదేశాల్లో కార్మికులతో మాట్లాడారు. కార్మికులు వివరిస్తూ గత ఐదు వారాలు నుండి చేసిన పనికి నగదు జమ కాలేదని తెలిపారు. వెంటనే అధికారులు పెండింగ్ నగదు కార్మికుల ఖాతాల్లో జమ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో కార్మికులను ఏకం చేసి ఆందోళన చేపట్టాల్సి వస్తుందని తెలిపారు.

పుస్తకాలు పంపిణీ చేస్తున్న ఎంఇఒ గోపి

నోట్ పుస్తకాలు పంపిణీ

ప్రజాశక్తి - యద్దనపూడి

మండలంలోని అనంతవరం ప్రాథమిక పాఠశాల (హెచ్‌ఇ) నందు విద్యార్థులకు నోట్ పుస్తకాలు గురువారం పంపిణీ చేశారు. స్వర్గీయ మద్దినేని బ్రహ్మానందం, శకుంతల జ్ఞాపకార్థం వారి కుమారుడు మద్దినేని జయ రామ కృష్ణ విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పలకలు, బలపాలు, క్రయాన్స్ ప్యాకెట్లు, పెన్సిళ్ళు తదితర వస్తువులు గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఎంఇఒ గోపి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు, తదితర వస్తువులు అందించడం అభినందనీయం అన్నారు. దాతల సహకారాన్ని ఉపయోగించుకొని విద్యార్థులు ఉన్నతంగా ఎదగాలని అన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం నారాయణమ్మ, ఉపాధ్యాయుడు వీరాంజనేయులు, పోపూరి నరసింహారావు, మద్దినేని శ్రీనివాసరావు, గుదే సుబ్బారావు, విద్యార్థులు, తల్లి దండ్రులు పాల్గొన్నారు.

కొలుపుల సంబరాలు

ప్రజాశక్తి - వేటపాలెం

స్థానికంగా ప్రసిద్ధి చెందిన శ్రీ కనక నాగవరపు అమ్మవారి 39వ శిడి మహోత్సవ తిరుణాళ్ల సందర్భంగా గురువారం గ్రామాల్లో వడపప్పు, పానకం నైవేద్యం సమర్పించారు. తెల్లవార్లు వీధులు భాజా భజంత్రీలు, తప్పెట్లతో యువత చిందులు తొక్కారు. చిన్న బజార్, చుండూరిలంపా, రెడ్ల బజార్, సమైక్య నగర్ ప్రాంతాల నుండి వందల సంఖ్యలో ప్రజలు ఉత్సాహంగా విచ్చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఆయా గ్రామాల పెద్దలు జాగ్రత్త వహించారు. కార్యక్రమంలో సోమిశెట్టి శ్రీనివాసరావు, చుండూరి శ్రీనివాసరావు, పోతురాజు, పొగడదండ శ్రీనివాసరావు, పొగడదండ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

గుండ్లకమ్మపై మంత్రి గొట్టిపాటి సమీక్ష

ప్రజాశక్తి - అద్దంకి

రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ రాష్ట్ర రాజధాని అమరావతి సచివాలయంలోని తన ఛాంబర్‌లో గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, పర్చూరు శాసన సభ్యులు ఏలూరి సాంబశివరావు, మార్కాపురం శాసన సభ్యులు కందుల నారాయణరెడ్డి కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఇరిగేషన్ శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఛాంబర్లో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎంఎల్‌ఎలు ఏలూరి సాంబశివరావు, కందుల నారాయణరెడ్డి ఉమ్మడి ప్రకాశం జిల్లా ఇరిగేషన్ ప్రాజెక్టులైన వెలుగొండ, గుండ్లకమ్మ ప్రాజెక్టులపై ఇరిగేషన్ ఎస్‌ఈతో సమీక్ష చేశారు. ప్రాజెక్టుల పురోగతిపై చర్చించారు.

మంత్రి సత్యప్రసాద్‌కు శుభాకాంక్షలు తెలిపి మంత్రి గొట్టిపాటి

మంత్రి అనగానికి శుభాకాంక్షలు తెలిపిన అన్నం సతీష్

అనగానికి 'అన్నం' శుభాకాంక్షలు

ప్రజాశక్తి - బాపట్ల

రాష్ట్ర సచివాలయం బ్లాక్ నెంబర్ 4లో రెవెన్యూ స్టాంప్స్, రిజిస్ట్రేషన్ శాఖామంత్రిగా బాధ్యతలు స్వీకరించిన అనగాని సత్యప్రసాద్‌ను మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ గురువారం మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి అనగానిని కలిసిన వారిలో యార్లగడ్డ లక్ష్మీనారాయణ, మాజీ కౌన్సిలర్ పేర్లి సునీల్ కుమార్ పాల్గొన్నారు.

పంచాయతీ కార్యాలయంలో డిఎల్‌పిఒ తనిఖీ

రికార్డుల పరిశీలన

ప్రజాశక్తి - చీరాల

మండలంలోని రామకృష్ణాపురం పంచాయతీ కార్యాలయాన్ని డిఎల్‌పిఒ హనుమంతరావు గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. పంచాయితీ అభివృద్ధి, సమస్యలపై కార్యదర్శి ఎం కిరణ్ కుమార్‌ను ఆరా తీశారు. ఈ సందర్భంగా డిఎల్‌పిఒ మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శులు అందరూ విధుల పట్ల బాధ్యతగా ఉండాలని అన్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యదర్శిగా విధులు చేపట్టినప్పటి నుండి పంచాయతీలో జరిగిన అభివృద్ధి పనులపై సమీక్షించారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆదేశించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టి పంచాయతీ పరిధిలో ఎప్పటికప్పుడు శుభ్రపరుస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని, పంచాయతీ అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. పంచాయతీ కార్యాలయ సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. పంచాయతీ విషయాలపై కొద్దిసేపు చర్చించారు. అనంతరం పంచాయతీలోని రికార్డులను పరిశీలించి సిబ్బందికి సూచనలు చేశారు.

సిబ్బందితో మాట్లాడుతున్న డీఎల్‌పిఓ హనుమంతరావు

స్టీల్ రైలింగ్ ప్రారంభించిన ఎమ్మెల్యే కొండయ్య

అభివృద్ధి పనులు ప్రారంభం

ప్రజాశక్తి వేటపాలెం

ఆధ్యాత్మిక కేంద్రాల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ వహిస్తానని ఎమ్మెల్యే కొండయ్య అన్నారు. మండలంలోని రామన్నపేట పంచాయితీ రావూరిపేటలో వేంచేసి ఉన్న సంతరావూరు కనక నాగవరపమ్మను గురువారం దర్శించుకున్నారు. ఆలయం ప్రాంగణంలో వేప చెట్టు చుట్టూ నూతనంగా నిర్మించిన గ్రానైట్ అరుగు, రైలింగ్‌ను ఆయన ప్రారంభించారు. రానున్న రోజుల్లో ఆలయాన్ని మరింత అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. దేవస్థానం కార్య నిర్వహణ అధికారి బి శ్రీనివాసరావుతో మాట్లాడారు. కార్యక్రమంలో జడ్పిటిసి బండ్ల తిరుమల దేవి, దేవస్థానం మాజీ ఛైర్మన్ అచిశెట్టి భానుమూర్తి, టిడిపి నాయకులు కోతవరపు జనార్ధన్, పిన్నిబోయిన శ్రీనివాసరావు, గొల్లప్రోలు కృష్ణ, కోలా శ్రీనివాసరావు, నాసిక వీరభద్రయ్య, దోగుపర్తి బాలకృష్ణ, శివారెడ్డి, కర్ర శ్రీనివాసరావు పాల్గొన్నారు.

దాడిలో గాయపడిన వ్యక్తికి అశోక్ పరామర్శ

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మండల కేంద్రమైన భట్టిప్రోలు గత మూడు రోజుల క్రితం టిడిపి నాయకుల దాడిలో గాయపడిన వైసిపి నాయకుడు బుల్లబ్బాయిని గురువారం వైసిపి ఇన్ఛార్జి వరికూటి అశోక్ బాబు పరామర్శించారు. రజకులకు చెందిన చావల చెరువు విషయంలో సంఘ ఛైర్మన్‌ను నిలదీసినందుకు బుల్లబ్బాయిని అకారణంగా గాయపరిచి తిరిగి అతనిపైనే తప్పుడు కేసులు బనాయించేందుకు టిడిపి నాయకులు పూను కోవటం హేయమైన చర్యని పేర్కొన్నారు. టిడిపి నాయకులు అభివృద్ధి సంక్షేమాన్ని వదిలేసి వైసీపీ నాయకులపై దాడులు చేయడమే ధ్యేయంగా పెట్టుకుని పనిచేస్తున్నారని అన్నారు. గెలుపొందిన వారు ప్రజలకు మేలు చేసే విధంగా ఉండాలి తప్ప దాడులకు పూనుకోవటం సరికాదన్నారు. వైసీపీ పాలనలో కులాలు, మతాలు, వర్గాలు చూడకుండా ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందజేసిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రశాంతంగా ఉన్న ప్రజలను టిడిపి నాయకులు, కార్యకర్తలు భయభ్రాంతులకు గురిచేస్తున్నారని అన్నారు. వైసిపి నాయకులు కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అనంతరం దాడికి పాల్పడిన నిందితులపై ఇప్పటివరకు పోలీసులు కేసు నమోదు చేయలేదన్న విషయాన్ని తెలుసుకొని అశోక్ బాబు పోలీస్ స్టేషన్‌కు వచ్చి ఎస్ఐని కలిసి నిందితులపై తక్షణమే కేసు నమోదు చేయాలని కోరారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

గాయపడిన బుల్లబ్బాయిని పరామర్శిస్తున్న అశోక్ బాబు

నేటి నుండి క్రికెట్ టోర్నమెంట్

ప్రజాశక్తి - మేదరమెట్ల

మండలంలోని సోమవరపాడు గ్రామంలో ఆర్ఎస్‌సిఎ అంబేద్కర్ యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం 9 గంటలకు క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభమవుతుందని తెలిపారు. మొదటి బహుమతి రూ.25116, రెండో బహుమతి రూ.15116, మూడో బహుమతి రూ.10116, నాలుగో బహుమతి రూ.5116 ఇవ్వనున్నట్లు తెలిపారు. మైనార్టీ మ్యాచ్ బహుమతి కూడా కలదని నిర్వాహకులు తెలిపారు.

శాశ్వత కరువు నివారణ చర్యలు చేపట్టండి

- ఎండిన పంటలకు ఇన్సూరెన్స్ ఇవ్వాలి
- రైతులు, కౌలు రైతుల పంట రుణాలు రద్దు చేయాలి
- కేంద్ర బృందానికి రైతు, కౌలు రైతు సంఘాల విజ్ఞప్తి

కేంద్ర బృంద సభ్యులకు వినతిపత్రం ఇస్తున్న రైతు, కౌలు రైతు సంఘాల నేతలు

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

జిల్లాలో శాశ్వత కరువు నివారణ చర్యలు చేపట్టాలని కేంద్ర బృంద సభ్యులను ఎపి రైతు, కౌలు రైతు సంఘాల నేతలు కోరారు. 2023- 24 సంవత్సరంలో ప్రకాశం జిల్లాలో ఏర్పడిన కరువును పరిశీలించడానికి వచ్చిన కేంద్ర బందాన్ని స్థానిక ఎన్ఎస్‌పి అతిథి గృహంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ,కౌలు రైతులు సంఘం జిల్లా కమిటీ ప్రతినిధులు కలిసి జిల్లాలో కరువు పరిస్థితుల గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆయా సంఘాల జిల్లా కార్యదర్శులు పమిడి వెంకటరావు , వి.బాలకోటయ్య మాట్లాడుతూ గత ఖరీఫ్ ,రబీ సీజన్‌లో పశ్చిమ ప్రాంతంలో 30 మండలాల్లో కరువు తీవ్రంగా ఏర్పడి పంటలు పూర్తిగా ఎండిపోయాయని తెలిపారు. పశువులకు తాగటానికి నీరు కూడా లేదన్నారు. ఖరీఫ్‌లో ఒక్క మండలాన్ని కూడా కరువు మండలంగా ప్రకటించ లేదన్నారు. వెలిగొండ ప్రాజెక్టు పూర్తి కాకపోవటంతో పశ్చిమ ప్రాంతంలో నిత్యం పంటలు పండక దిగుబడి రాక రైతులు ఇబ్బందులు పడుతున్నారని కేంద్ర బృంద సభ్యులకు వివరించారు. .2023-24 సంవత్సరాలల్లో నాగార్జునసాగర్, కొమ్మమూరు కాల్వ కింద నీరు రాకపోవటంతో రైతులు పంటలు సాగు చేయలేకపోయారని తెలిపారు. రబీ సీజన్‌లో శనగ పైరు కూడా ఎండిపోయిందన్నారు. గుండ్లకమ్మ ప్రాజెక్ట్ గేట్లకు మరమ్మతులు చేయకపోవటంతో కారుమంచి కాలువకు నీరు రాక పంటలు ఎండి పోయాయన్నారు. ఖరీఫ్ ,రబీ సీజన్‌లలో నష్టపోయిన రైతులను ఆదుకోవాలని రైతు సంఘం, కౌలు రైతు సంఘం డిమాండ్ చేసింది.

డిమాండ్లు ఇవీ :

ఖరీఫ్, రబీ సీజన్‌లో ఎండిన పంటలకు ఇన్సూరెన్స్ ఇవ్వాలని, రైతులు , కౌలు రైతుల పంట రుణాలు రద్దు చేయాలన్నారు. కౌలు రైతులను గుర్తించి నష్టపరిహారం వారికే ఇవ్వాలని, పశువులకు పశుగ్రాసం సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేసి నీటిని నిల్వ చేయాలని, ,గుండ్లకమ్మ ప్రాజెక్టు పూర్తి చేసి కాలుల్లో పూడికలు తీయాన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా సంవత్సరానికి 200 రోజులు పని కల్పించాలన్నారు. రోజువారీ కూలీ రూ. 600 నిర్ణయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జుజ్జూరి జయంతి బాబు, పమిడి వెంకటరావు, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పెంట్యాల హనుమంతరావు, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి వి.బాలకోటయ్య, సహాయ కార్యదర్శి టి.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

మంత్రి స్వామిని సన్మానిస్తున్న నాయకులు

మంత్రి స్వామికి సన్మానం

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండకు చెందిన వ్యాపారవేత్త గంజి ప్రసాద్ ఆధ్వర్యంలో టిడిపి నాయకులు రాష్ట్ర సాంఘిక సంక్షేమ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామిని గురువారం మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు చీమకుర్తి కష్ణ, ఇమ్మటి శెట్టి రామారావు, మేకల అంకంరావు, మేకల నరేష్, గంజి సుబ్బారావు, సాదం బ్రహ్మయ్య, భాస్కర్ , యువ నేస్తం ఫౌండేషన్ చైర్మన్ అంకేపల్లి బంగారుబాబు, చల్లా శ్రీనివాసరావు పాల్గొన్నారు.

నేటి నుంచి పోలేరమ్మ తిరునాళ్ల

ప్రజాశక్తి- టంగుటూరు

జరుగుమండల పరిధిలోని కామేపల్లి గ్రామంలో వేంచేసి యున్న శ్రీపోలేరమ్మ వార్షిక తిరునాళ్ల ఈనెల 21 నుంచి 23 వరకూ నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ సూరంపల్లి కొండయ్య గురువారం తెలిపారు. తిరునాళ్లలో భాగంగా ఈనెల 21న నిలువు, సింహవాహన సేవ, విచిత్ర వేషధారణలు, కేరళ బృందంచే ప్రత్యేక వాయిద్యాలు, తప్పెట్లతో అమ్మవారి ప్రత్యేక ఊరేగింపు ఉంటుందన్నారు. 22న విశేష అలంకరణ, విద్యుత్ ప్రభలు ఏర్పాటు, గొట్టిపాటి కృష్ణ, ధనలక్ష్మి ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించనున్నట్లు తెలిపారు. 23న విశేష అలంకరణ, పాల పొంగళ్లు పెట్టనున్నట్లు ఆలయ ఇఒ రావెళ్ల శివశంకర్ తెలిపారు.

'అమృత' విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-శింగరాయకొండ : ఆచార్య నాగార్జున యూనివర్సిటీ విడుదల చేసిన 5వ సెమిస్టర్ ఫలితాలలో శింగరాయకొండ అమత డిగ్రీ కాలేజీ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించినట్లు ఆ కళాశాల కరస్పాండెంట్ కేశవరపు వెంకట శేషమ్మ గురువారం తెలిపారు. బి.కాం కంప్యూటర్స్‌లో కూనపురెడ్డి కుసుమ 86 శాతం, నూకసాని రమ్యశ్రీ 84 శాతం, ముద్రగడ ప్రియాంకా చోప్రా 82 శాతం, చప్పిడి శివకుమారి 82 శాతం, గొల్లపోతు దత్త మల్లిక 82 శాతం మార్కులు సాధించారు. బి.కాం జనరల్ విభాగంలో కోట వెంకట సుహారిక 77శాతం, కంసాని శ్రీను 75 శాతం, రాయపాటి రాకేష్ -73 శాతం, బిఎలో ఇత్తడి శాంతి సౌజన్య 75 శాత, నక్కా నరేంద్ర 75 శాతం, తగరం భువనేశ్వరి 73 శాతం, సన్నెబోయిన వెంకట కల్యాణ్ 72 శాతం మార్కులు సాధించారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులు, అందుకు కృషి చేసిన అధ్యాప బందానికి ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ కేశవరపు వెంకటశేషమ్మ, ప్రిన్సిపల్ గొల్లపోతు నరసింహారావు అభినందనలు తెలిపారు.

తోట శివరాంకు నివాళి

ప్రజాశక్తి-దర్శి : దర్శిలోని రామా ఫర్టిలైజర్ డీలర్ అసోసియేషన్ కోశాధికారి తోట శివరాం (60) గుండెపోటుతో బుధవారం రాత్రి చెందారు. శివరాం ఈ నెల 5న బైపాస్ సర్జరీ చేయించుకున్నారు. బుధవారం గుండెపోటు రావడంతో విజయవాడ ఆంధ్ర హాస్పటల్‌కు తీసుకెళ్లారు. అక్కడ చికిత్స పొందుతూ మతి చెందాడు. శివరాం మృతదేహాన్ని నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, దర్శి వ్యవసాయ సహాయ సంచాలకులు కె.బాలాజీనాయక్, బాలకష్ణనాయక్, ఫర్టిలైజర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గొర్ల శ్రీనివాసరావు, కార్యదర్శి వి.శ్రీనివాసరావు సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు.

డింపుల్‌కు 68వ ర్యాంకు

ప్రజాశక్తి-సిఎస్‌పురం

మద్దుల డింపుల్

సిఎస్.పురంలోని బెల్లంకొండ విద్యాసంస్థల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ మద్దుల శ్రీనివాసులు కుమార్తె డింపుల్ 2024 జెఇఇ అడ్వాన్స్‌లో 68వ ర్యాంకు సాధించింది. ఢిల్లీలోని ఐఐటి కళాశాలలో కంప్యూటర్ విభాగంలో సీటు సాధించింది. ఉత్తమ ర్యాంకు సాధించిన డింపుల్‌ను కనిగిరి, మార్కాపురం ఎమ్మెల్యేలు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, కందుల నారాయణరెడ్డి, ఆర్ఐఒ సైమన్ విక్టర్, పొదిలిలోని బిట్స్ కళాశాల అధినేతలు బెల్లంకొండ శ్రీనివాసరావు, విజయలక్ష్మి, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ నారపుశెట్టి నాయుడు, ప్రొఫెసర్ డాక్టర్ ఝాన్సీనాయుడు, పామూరు, సిఎస్‌పురంలోని ఆదిత్య జూనియర్ కాలేజీ, బెల్లంకొండ డిగ్రీ కళాశాలల ప్రిన్సిపల్స్ నాగరాజు, షరీఫ్ వెంకటేష్, డింపుల్ తల్లిదండ్రులు శ్రీనివాసులు, లక్ష్మి అభినందించారు.

ర్యాలీ నిర్వహిస్తున్న టిడిపి నాయకులు

టిడిపి నాయకుల సంబరాలు

ప్రజాశక్తి -నాగులుప్పలపాడు

సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి ఘనం విజయం సాధించిన సందర్భంగా మండల పరిధిలోని ఈదుమూడి ఎస్‌సి కాలనీ వాసులు గురువారం సంబరాలు నిర్వహించారు. అనంతరం టిడిపి మండల అధ్యక్షుడు తేళ్ళ మనోజ్ కుమార్ కు అభినందలు తెలిపారు. తొలుత గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఈ కార్యక్ర మంలో మాజీ ఎంపిటిసి కొండ్ర గుంట రంగారావు, కొర్ర వీరాంజనేయులు, భీమినేని స్వామి, బాచిన నాగేశ్వరరావు, తేళ్ల ఏలీయా, కొమ్మూరి సైమన్ , ఇంటూరి రోశయ్య, శీలి కోటయ్య, కొమ్మూరి యాకోబు, మెట్టు సుబ్బయ్య నాయుడు, స్వర్ణ కిషోర్ బాబు, తెలుగు యువత ప్రధాన కార్యదర్శి పరుసు బుజ్జిబాబు, టిడిపి పార్లమెంట్ ఎస్‌సి సెల్ కార్యదర్శి తేళ్ల సుధాకర్, మహిళలు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నారా భువనేశ్వరి జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-దర్శి

రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ కడియాల లలిత్ సాగర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, టిడిపి తాళ్లూరు మండల అధ్యక్షుడు బొమ్మిరెడ్డి ఓబుల్‌రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ దారం నాగవేణి, సుబ్బారావు, నియోజకవర్గ ఐటిడిపి కన్వీనర్ ఎస్‌వి.రామయ్య, తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షుడు చిన్నా, కొండారెడ్డి, రమేష్, బడే, గుర్రం బాలకష్ణ, కల్లూరి సుబ్బు, తానం చింతలమల్లి, తదితర టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కేక్ కట్ చేస్తున్న నాయకులు

నీటి సమస్యకు పరిష్కారం

ప్రజాశక్తి- టంగుటూరు

టంగుటూరు మండలం పుల్లారెడ్డిపాలెంకాలనీ వాసులు చాలా కాలంగా నీటిసమస్యతో ఇబ్బందులకు గురవుతున్నారు. పంచాయతీ అధికారులు వారానికి ఒకసారే నీటిని సరఫరా చేస్తున్నారు. దీంతో వేసవిలో కాలనీ వాసులు నీటి కోసం కటకటలాడుతున్నారు. ఈ నేపత్యంలో టిడిపి గ్రామ నాయకుడు నార్నె మోహనరావు ఆధ్వర్యంలో యువకులు స్వచ్ఛందంగా ముందుకొచ్చి తమ సొంత నగదుతో గ్రామంలోని బోర్లకు మరమ్మతులు చేయించారు. కాలనీవాసులకు నీటి సౌకర్యం కల్పించారు. ప్రజల దాహార్తిని తీర్చేందుకు స్వచ్ఛందంగా ముందుకొచ్చిన యువకులు అన్నవరపు మనోహర్, పిల్లి కొండలరావు, బత్తుల సుమన్, చల్లపల్లి తిరుమలరావు, అన్నవరపు రవితేజను కాలనీ వాసులు అభినందించారు.

బోరుకు మరమ్మతులు చేయించిన యువత

సిమెంట్ రోడ్డు వేసేదెన్నడు..?

ప్రజాశక్తి-పుల్లలచెరువు

మండల పరిధిలోని కవలకుంట్ల గ్రామానికి వెళ్లే రోడ్డు అధ్వానంగా తయారైంది. నాయుడుపాలెం నుంచి పుల్లలచెరువు వెళ్లే మధ్యలో ఉన్న ఈ రోడ్డును గ్రామ పరిసరాల వరకూ సిమెంట్ రోడ్డు వేస్తామని చెప్పారు. అందుకోసం గ్రామం మధ్యలో రోడ్డుకు తారు వేయకుండా వదిలేశారు. ఆ రోడ్డుపై గుంతలు పడినప్పుడు మాత్రం గ్రావెల్ తోలి సరి పెడుతున్నారు. సిమెంట్ రోడ్డు వేసేందుకు కేటాయించిన నిధులను కాంట్రాక్టర్లు, అధికారులు కుమ్మక్కై కాజేశారని విమర్శలు వినిపిస్తున్నాయి. ఆ రోడ్డులో గుంతలు పడిన కారణంగా వర్షా కాలంలో నీరు నిలిచి వాహన దారులు గుంతలు ఉన్నవి తెలియక ప్రమా దాలకు గురవుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సిమెంట్ రోడ్డును వేసి ఇబ్బందులు తొలగించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

అధ్వానంగా తయారైన రహదారి

ప్రమాణ స్వీకార మహోత్సవ శుభాకాంక్షలతో
చెదరని చిరునవ్వుతో.. స్నేహ హస్తం అందిస్తూ...
కల్మషం లేని వ్యక్తిత్వంతో...
ప్రతి ఒక్కరితో కలిసిపోతూ...
అందరివాడుగా ఆత్మీయతను పంచే
మా ప్రియతమ గిద్దలూరు శాసనసభ్యులుగా
శ్రీ ముత్తుముల అశోక్ రెడ్డి గారు
నేడు ప్రమాణ స్వీకారం చేస్తున్న శుభ సందర్భంగా
హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ...
అనపు వీరశేఖర్
తెలుగు యువత జిల్లా అధికార ప్రతినిధి
పొట్టిపల్లి,
కొమరోలు మండలం
బిజ్జం వెకటరామిరెడ్డి
మాజీ సర్పంచ్,
దద్దవాడ
కొమరోలు మండలం
బిజ్జం రవీంద్రారెడ్డి
తెలుగు రైతు
నియోజకవర్గ అధ్యక్షుడు
దద్దవాడ, కొమరోలు మండలం

ప్రమాణ స్వీకార
మహోత్సవ
శుభాకాంక్షలతో
మల్లె లాంటి మంచి మనసుతో.. కల్మషం లేని వ్యక్తిత్వంతో...
అందరికీ ఆత్మీయుడుగా.. కార్యకర్తలకు తోడూ నీడగా...
కనిగిరి నియోజకవర్గ ప్రజల ముద్దుబిడ్డగా.. అనునిత్యం శ్రమించే
మా ప్రియతమ నాయకులు, శాసనసభ్యులు
గౌ॥ శ్రీ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి గారు నేడు శాసనసభ్యులుగా
ప్రమాణ స్వీకారం చేస్తున్న శుభ సందర్భంగా మా హృదయపూర్వక శుభాకాంక్షలు...
మల్లెల వెంకటరెడ్డి
తెలుగు యువత నాయకులు
వాలిచర్ల గ్రామం
హెచ్.ఎం. పాడు మండలం
మల్లెల వెంకటేశ్వరరెడ్డి
తెలుగు యువత నాయకులు
వాలిచర్ల గ్రామం
హెచ్.ఎం. పాడు మండలం
టీ. కాశిరెడ్డి
తెలుగు యువత నాయకులు
వాలిచర్ల గ్రామం
హెచ్.ఎం. పాడు మండలం

ప్రమాణ స్వీకార మహోత్సవ శుభాకాంక్షలు
నిత్య కృషీవలుడు.. వేమూరు నియోజకవర్గ ప్రజలందరి అభిమాన నేత...
రాష్ట్ర ప్రజలందరి ప్రియతమ నాయకులు... మాజీ మంత్రివర్యులు..
గౌ॥శ్రీ నక్కా ఆనంద్ బాబు గారు వేమూరు నియోజకవర్గంలో
తిరుగులేని మెజారిటీతో విజయం సాధించి నేడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీలో
శాసనసభ్యునిగా ప్రమాణ స్వీకార చేయు శుభ సందర్భంగా వారికి
మా హృదయపూర్వక శుభాభినందనలు తెలియజేస్తూ...
వారు మరెన్నో ఉన్నత పదవులు అలంకరించాలని మనసారా ఆకాంక్షిస్తూ....
వేములపల్లి రవి కిరణ్
తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు
ఛైర్మన్, లక్ష్మీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ & డెవలపర్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్